ఎలగందల్ టైమ్స్
సంపుటి: 02
సంచిక: 102
ప్రతి అక్షరం ప్రజల కోసం..
తెలుగు దినపత్రిక | కరీంనగర్ | గురువారం 26 సెప్టెంబర్ 2024 | పేజీలు 7

## ముఖ్యమంత్రి హామీ నిధుల్లో గోల్‌మాల్

బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్




7



## వందశాతం పన్నులు వసూలు చేయాలి

- నగర పాలక సంస్థ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్
- కరీంనగర్ నగరపాలక సంస్థలో రెవెన్యూ విభాగం సమీక్షా సమావేశం

2

నగరపాలక సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నుల ను డిసెంబర్ లోగా 100 శాతం వసూలు చేయాలని నగరపాలక సంస్థ కమీషన ర్ చాహాత్ బాజ్ పాయ్ రెవె న్యూ విభాగం అధికారులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో బుధవారం రోజు రెవెన్యూ విభాగం ఆర్ వో, ఆర్ఐలు, బిల్ కలెక్టర్ల తో సమీక్షా సమావేశం జరిగింది. సమీక్షా సమావేశం లో ఆస్తి పన్ను డిమాండ్, పన్నుల వసూలు, సెల్ఫ్ అసెస్ మెంట్లు ఇతర అంశాల పై రెవెన్యూ విభాగం అధికారులతో కమీషనర్ సుదీర్ఘంగా చర్చించారు. బిల్ కలెక్టర్ల వారిగా ఇచ్చిన టార్గెట్ ప్రకారం పన్నుల వసూలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు సలహాలు సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు.

# హస్తవ్యస్తం

## కరీంనగర్‌లో బలమైన నేత కరువు

- అతిథి పాత్రల్లో ఇద్దరు మంత్రులు
- సుడా బిజీలో నగరాధ్యక్షుడు
- అయోమయంలో కార్యకర్తలు

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)
అధికార కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు కొత్త చిక్కు వచ్చి పడింది. పార్టీ అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు దాటుతున్నా జిల్లాకేంద్రంలో ఆ వాతావరణమే కనిపించకపోవడం పార్టీ శ్రేణులను గందరగోళానికి గురి చేస్తోంది. ఉమ్మడి జిల్లా నుంచి ఇద్దరు మంత్రులు ఉన్నారని సంబరపడిన కార్యకర్తలకు మంత్రుల తీరును షాక్ కు గురిచేస్తోంది. సీనియర్ మంత్రి శ్రీధర్ బాబు మంథని నుంచి హైదరాబాద్ కు వయా కరీంనగర్ నుంచి వెడుతున్నా నగరం వైపు కన్నెత్తి చూడటం లేదు. మరో మంత్రి పొన్నం ప్రభాకర్ అటు హైదరాబాద్, ఇటు స్వంత నియోజకవర్గం హుస్నాబాద్ కార్యక్రమాలతో నిత్యం బిజీగా ఉండటంతో నగరానికి చుట్టపు చూపుగానే వచ్చివెడుతున్నారు. జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ తన నియోజకవర్గం మానకొండూరుకే పరిమితమయ్యారు. ఫలితంగా ఇక్కడ బాధ్యత తీసుకునే నాయకుడే కరువయ్యారని కార్యకర్తలు వాపోతున్నారు.

రాష్ట్రంలో అధికార పార్టీ కాంగ్రెస్ కు కరీంనగర్ లో బలమైన నేత కరువయ్యారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి బలమైన క్యాడర్ ను, లీడర్ ను అందిస్తూ వచ్చిన కరీంనగర్ లో ఇప్పుడు కార్యకర్తలు తమకు దిక్కెవరు అని ప్రశ్నించుకునే పరిస్థితులు నెలకొన్నాయి. పార్టీ అధికారంలోకి తొమ్మిది మాసాలు కావస్తున్నా ఇప్పటివరకు కార్యకర్తల్లో భరోసా నింపే దిశగా తీసుకున్న కార్యక్రమం ఒక్కటి కూడా లేకపోవడం ఇక్కడి పరిస్థితి అద్దం పడుతోంది. అధికారంలోకి వచ్చిన తర్వాత వెనువెంటనే లోక్ సభ ఎన్నికల హడావుడి ముగిసిన తర్వాత కూడా ఇప్పటి వరకు నగరంలో కాంగ్రెస్ పార్టీపరంగా సందడి వాతావరణం అలుముకోకపోవడం పార్టీ శ్రేణులను నిరాశకు గురి చేస్తోంది. రెండు దశాబ్దాలకు పైగా నగరానికి పెద్ద దిక్కుగా ఉన్న శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ఇద్దరు ఇప్పుడు కేబినెట్ లో కీలక మంత్రులుగా ఉన్నా పార్టీ బలోపేతం పై చిన్నచూపు చూస్తున్నారనే అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది.



2

# హస్తవ్యస్తం

- కరీంనగర్‌లో బలమైన నేత కరువు
- అతిథి పాత్రల్లో ఇద్దరు మంత్రులు
- సుడా బిజీలో నగరాధ్యక్షుడు
- అయోమయంలో కార్యకర్తలు

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)
అధికార కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు కొత్త చిక్కు వచ్చి పడింది. పార్టీ అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు దాటుతున్నా జిల్లాకేంద్రంలో ఆ వాతావరణమే కనిపించకపోవడం పార్టీ శ్రేణులను గందరగోళానికి గురి చేస్తోంది. ఉమ్మడి జిల్లా నుంచి ఇద్దరు మంత్రులు ఉన్నారని సంబరపడిన కార్యకర్తలకు మంత్రుల తీరును షాక్ కు గురిచేస్తోంది. సీనియర్ మంత్రి శ్రీధర్ బాబు మంథని నుంచి హైదరాబాద్ కు వయా కరీంనగర్ నుంచి వెడుతున్నా నగరం వైపు కన్నెత్తి చూడటం లేదు. మరో మంత్రి పొన్నం ప్రభాకర్ అటు హైదరాబాద్, ఇటు స్వంత నియోజకవర్గం హుస్నాబాద్ కార్యక్రమాలతో నిత్యం బిజీగా ఉండటంతో నగరానికి చుట్టపు చూపుగానే వచ్చివెడుతున్నారు. జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ తన నియోజకవర్గం మానకొండూరుకే పరిమితమయ్యారు. ఫలితంగా ఇక్కడ బాధ్యత తీసుకునే నాయకుడే కరువయ్యారని కార్యకర్తలు వాపోతున్నారు.

*రాష్ట్రంలో అధికార పార్టీ కాంగ్రెస్ కు కరీంనగర్ లో బలమైన నేత కరువయ్యారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి బలమైన క్యాడర్ ను, లీడర్ ను అందిస్తూ వచ్చిన కరీంనగర్ లో ఇప్పుడు కార్యకర్తలు తమకు దిక్కెవరు అని ప్రశ్నించుకునే పరిస్థితులు నెలకొన్నాయి. పార్టీ అధికారంలోకి తొమ్మిది మాసాలు కావస్తున్నా ఇప్పటివరకు కార్యకర్తల్లో భరోసా నింపే దిశగా తీసుకున్న కార్యక్రమం ఒక్కటి కూడా లేకపోవడం ఇక్కడి పరిస్థితి అద్దం పడుతోంది. అధికారంలోకి వచ్చిన తర్వాత వెనువెంటనే లోక్ సభ ఎన్నికల హడావుడి ముగిసిన తర్వాత కూడా ఇప్పటి వరకు నగరంలో కాంగ్రెస్ పార్టీపరంగా సందడి వాతావరణం అలుముకోకపోవడం పార్టీ శ్రేణులను నిరాశకు గురి చేస్తోంది. రెండు దశాబ్దాలకు పైగా నగరానికి పెద్ద దిక్కుగా ఉన్న శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ఇద్దరు ఇప్పుడు కేబినెట్ లో కీలక మంత్రులుగా ఉన్నా పార్టీ బలోపేతం పై చిన్నచూపు చూస్తున్నారనే అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది.*

### అసెంబ్లీకి హ్యాట్రిక్ ఘోర ఓటమి...

వరుసగా నాలుగుసార్లు గంగుల కమలాకర్ కరీంనగర్ అసెంబ్లీ స్థానం నుంచి గెలుపొందుతూ వచ్చి కాంగ్రెస్ పార్టీ విజయావకాశాలు దెబ్బతీస్తూ రాగా.. గడిచిన మూడు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మూడవ స్థానంలో నిలువడం ఇక్కడ పార్టీ నాయకత్వ వైఫల్యానికి అద్దంపడుతోంది. చుట్టుపక్కల ఎక్కడా కూడా కానరాని బీజేపీ ఒక్క కరీంనగర్ అసెంబ్లీస్థానం పరిధిలోనే వరుసగా మూడుసార్లు రెండవ స్థానంలో నిలువడం గమనార్హం. 2004లో మాజీ మంత్రి ఎమ్మెస్సార్ తర్వాత 2009 నుంచి కరీంనగర్ లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి రోజురోజుకు పడిపోతూ వస్తోంది. ఈ కారణంగానే 2020 లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క డివిజన్ కూడా కాంగ్రెస్ పార్టీ గెలుచుకోలేకపోయింది.

### సుడాకే పరిమితమైన కోమటిరెడ్డి...

నగరం నుంచి నామినేటెడ్ పదవిని దక్కించుకున్న ఏకైక నేత నగర పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి. మూడు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో విస్తరించి ఉన్న సుడా చైర్మన్ పదవిని చేపట్టిన నరేందర్ రెడ్డి నాటి నుంచి ఫుల్ బిజీగా మారారు. కార్యాలయానికి సంబంధించి పనులే విపరీతంగా ఉండటంతో అడపాదడపా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ సుడా చైర్మన్ పదవికి న్యాయం చేసే పనిలో నిమగ్నమయ్యారు. పీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో త్వరలోనే మరొకరు నగర అధ్యక్ష బాధ్యతలు చేపడతారనే ఆలోచనతో నరేందర్ రెడ్డి కూడా పార్టీ వ్యవహారాల కంటే పాలనా వ్యవహారాలకు అధిక సమయం కేటాయిస్తూ వస్తున్నారని తెలుస్తోంది. దీంతో ఏదైనా అవసరం పడితే కార్యకర్తలు సుడా కార్యాలయానికే నేరుగా వెడుతున్నారు.

## ఇద్దరూఇద్దరే..





కరీంనగర్ అసెంబ్లీ, కరీంనగర్ లోక్ సభ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ చార్జిలు పురుమల్ల శ్రీనివాస్, వెలిచాల రాజేందర్ రావు ఇద్దరూ నగరానికి చుట్టపుచూపుగానే మారారని కార్యకర్తలు వాపోతున్నారు. బొమ్మకల్ మాజీ సర్పంచు అయిన శ్రీనివాస్ పార్టీ కార్యక్రమాలకు తనవంతుగా హాజరు కావడమే తప్ప స్వంతంగా ఏ ఒక్క కార్యక్రమం చేపట్టిన దాఖలాలు లేవని చెబుతున్నారు. అలాగే ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కూడా మొక్కుబడిగా మీడియా ప్రకటనలు మినహాయిస్తే నగరంపై ప్రత్యేకించి దృష్టి పెట్టిన సందర్భాలే లేవని వారు గుర్తు చేస్తున్నారు. అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఈ ఇద్దరు నేతలు కనీసం సమీక్షా సమావేశాలు కూడా నిర్వహించలేదని కార్యకర్తలు వాపోతున్నారు. ఆయా ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా మారిన నేపథ్యంలో పార్టీ క్యాడర్ కు, ఇన్ చార్జిలకు మధ్య అగాధం ఏర్పడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ఈసారైనా పరిస్థితి మారుతుందా...?




2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్, బీజేపీ మధ్యనే పోరు సాగింది. కాంగ్రెస్ పార్టీ ఎక్కడా కూడా గట్టిపోటీనివ్వలేకపోయింది. రెండో స్థానంలో నిలిచిన డివిజన్లు కూడా తక్కువగానే ఉన్నాయి. అయితే ఈసారి పార్టీ అధికారంలో ఉన్నందున మేయర్ పదవి తమదేనని ధీమాతో ఉన్న కార్యకర్తలు రోజులు గడుస్తున్నా కొద్ది ఆందోళన చెందుతున్నారు.

### చేరికలతోనే సరి

పార్టీ అధికారంలోకి రాగానే గతంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన నేతలందరూ వరుసగా కాంగ్రెస్ పార్టీలో చేరుతూ వచ్చారు. 11 మంది కార్పొరేటర్లు, సర్పంచులు, జడ్పీటీసీలు సహా పెద్ద ఎత్తున మాజీ ప్రజాప్రతినిధులు కూడా కాంగ్రెస్ పార్టీలో మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. అంతకు మించి పార్టీపరంగా జరిగిన కార్యక్రమాలేవీ లేవని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. పార్టీలో చేరిన నేతలు కూడా పార్టీతో సంబంధం లేనట్టుగా ఎవరి పనుల్లో వారు నిమగ్నమైపోవడంతో నగరంలో పార్టీ పరిస్థితి త్రిశంకుస్వర్గంలా మారింది. మరో ఆరు నెలల్లో మున్సిపల్ ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అసెంబ్లీ నియోజకవర్గానికో... నగరానికో బలమైన నేత లేకపోవడంతో ఆ ఎన్నికలను ఎలా ఎదుర్కొగలుగుతామన్న ఆందోళన కూడా పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. పొన్నం ప్రభాకర్ బాధ్యత తీసుకున్నంత కాలం నగరంలో పార్టీ ఏకతాటిపై నడిచిందని.. ఇప్పుడు మంత్రి బిజీ కావడంతో ఇక్కడ దృష్టి సారించే నాథుడే లేకుండాపోయారని ఆ వర్గాలు వాపోతున్నాయి.

# వందశాతం పన్నులు వసూలు చేయాలి

- నగర పాలక సంస్థ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్
- కరీంనగర్ నగరపాలక సంస్థలో రెవెన్యూ విభాగం సమీక్షా సమావేశం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** నగరపాలక సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నులను డిసెంబర్ లోగా 100 శాతం వసూలు చేయాలని నగరపాలక సంస్థ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ రెవెన్యూ విభాగం అధికారులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో బుధవారం రోజు రెవెన్యూ విభాగం ఆర్ వో, ఆర్ ఐలు, బిల్ కలెక్టర్లతో సమీక్షా సమావేశం జరిగింది. సమీక్షా సమావేశం లో ఆస్తి పన్ను డిమాండ్, పన్నుల వసూలు, సెల్ఫ్ అసెస్ మెంట్లు ఇతర అంశాల పై రెవెన్యూ విభాగం అధికారులతో కమీషనర్ సుదీర్ఘంగా చర్చించారు. బిల్ కలెక్టర్ల వారిగా ఇచ్చిన టార్గెట్ ప్రకారం పన్నుల వసూలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు సలహాలు సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ... బిల్ కలెక్టర్ వారిగా మీకు ఇచ్చిన డిమాండ్ ప్రకారం వంద శాతం ఆస్తిపన్నులను తప్పక వసూలు చేసి నగరపాలక సంస్థ ఆధాయాన్ని మెరుగు పరచాలని ఆదేశించారు. పన్నులు వసూలు చేస్తేనే నగర అభివృద్ధి కి దోహద పడుతుందని అన్నారు. ప్రతి బిల్ కలెక్టర్ మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్ లో ఉదయం 7 గంటలకే ఫీల్డ్ లో ఉండాలని అన్నారు. డోర్ టూ డోర్ తిరిగి ఆస్తి పన్నులు వసూలు చేయాలని వారు. 44 కోట్ల నగరపాలక సంస్థ డిమాండ్ ను డిసెంబర్ లోగా వంద శాతం పూర్తి చేసేలా చర్యలు తీస్కోవాలన్నారు. ముఖ్యంగా మొండి బకాయి దారుల పై ప్రత్యేక దృష్టి పెట్టి పన్నులు పూర్తిగా కట్టించేలా చర్యలు తీస్కోవాలన్నారు. ఎళ్ళ తరబడి పన్నులు కట్టకుండ ఉన్న వారికి నోటీసులు జారీ చేసి పన్నులు వసూలు చేసేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. ఆదాయ పన్ను వసూలు సమయంలో ఆర్వో, ఆర్ ఐ ల పర్యవేక్షణ తప్పని సరిగా ఉండాలని... ఫీల్డ్ లెవల్ పరిశీలించాలన్నారు. నగరపాలక సంస్థ అసెస్మెంట్ల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. న్యూ అసెస్మెంట్ల విషయంలో ఫీల్డ్ విజిట్ తప్పని సరి అన్నారు. ప్రతి అసెస్మెంట్ ను ఫీల్డ్ విజిట్ అనంతరమే పరిష్కరించాలన్నారు. నగరపాలక సంస్థ ఆధాయ పన్నులను టార్గెట్ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్ స్వరూప రాణీ, ఆర్వో గణేష్ తదితరులు పాల్గొన్నారు.




క్యాష్ లెస్
నగదురహిత
వైద్య సేవలు
సింగరేణి
ఉద్యోగులకు రిటైర్డ్ వారికి
హెల్త్ ఇన్సూరెన్స్
అన్ని రకాల ఇన్సూరెన్స్ హోల్డర్స్
FORTUNE
MEDCARE HOSPITAL
Ray of HOPE
సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
కరీంనగర్
Helpline
9985 104 108
ఫార్చ్యూన్
మెడ్‌కేర్ హాస్పిటల్
RAY OF HOPE
సివిల్ హాస్పిటల్ ప్రక్కన, కరీంనగర్

## బాలసుబ్రహ్మణ్యం 4వ వర్థంతి కార్యక్రమం




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: దివంగత బాలసుబ్రహ్మణ్యం గారి 4 వర్ధంతి సందర్బంగా కరీంనగర్ జిల్లా సంగీత సాంస్కృతిక కళాకారుల సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో స్థానిక పిలిమ్ భవన్ లో పాడనా తీయగా ఒక కమ్మని పాట నాలుగేళ్ళ జ్ఞాపకాలతో అనే కార్యక్రమం నిర్వహించారు ముఖ్య అతిథిగా విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మరియు కళాకారులు బాలు గారి చిత్ర పటానికి నివాళులు అర్పించారు బాలు గారి లేని లోటు తీర్చలేనిది అని అన్నారు ఉమ్మడి జిల్లా నుండి విచ్చేసిన గాయని గాయకులు వాయిద్య కళాకారులు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు బాలు గారి పాటలు ఆలపించారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు గోగుల ప్రసాద్, ప్రధానకార్యదర్శి చిలివేరు శ్రీకాంత్, కోశాధికారి గౌరవేణి బాబు , ప్రోగ్రాం కన్వీనర్ తిప్పబత్తిని రవి పెద్ద ఎత్తున కళాకారులు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు ఆకాశాన్ని అంటుతున్నాయని, ధరల పెరుగుదలను పసిగట్టి నిత్యవసర వస్తువులను బ్లాక్ చేస్తే వ్యాపారుల గోదాములపై సీపీఐ ఆధ్వర్యంలో దాడులు చేసి వాటిని పేదలకు పంచుతామని,ధరల నియంత్రణ కోసం తక్షణమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారుల,రాజకీయ పార్టీల తో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి డిమాండ్ చేశారు. పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం కరీంనగర్ నగరంలోని అనభేరి ప్రభాకర్ రావు విగ్రహం నుండి కూరగాయల మార్కెట్, ప్రకాశం గంజి వరకు ధరలు పెరిగిన ఉల్లిగడ్డ,ఎల్లిగడ్డ,నూనె ప్యాకెట్లు తలపై పెట్టుకొని,మెడలో వేసుకొని విన్నూత్ననంగా నిరసన తెలిపారు.

## పారిశుధ్య కార్మికులకు సన్మానం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: స్థానిక వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛతహీ సేవ 2024 లో భాగంగా ఈరోజు కళాశాలలో జరిగిన కార్యక్రమంలో 10 మంది పారిశుద్ధ్య కార్మికులను సన్మానించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. హెచ్ శ్రీనివాస్ గారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఇ మనోహర్ గారు మాట్లాడుతు నిర్వహించడం ఇదే తొలిసారి అని, ఇంతటి చక్కటి ప్రోగ్రాంలో పాల్గొన్నారు.

# వయోవృద్ధుల వారోత్సవాలను విజయవంతం చేయాలి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వచ్చే నెల 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహిస్తున్న వయోవృద్ధుల వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని వృద్ధాశ్రమాల్లో వయోవృద్ధులకు ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు వంటివి నిర్వహిస్తున్నామని, వృద్ధులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని మానసిక ఉల్లాసం పొందాలని సూచించారు. వయోవృద్ధుల హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, గ్రాండ్ పేరెంట్స్ డే, వాక్ థాన్ కార్యక్రమాల్లో వృద్ధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, వయోవృద్ధుల సంక్షేమ సంఘాల బాధ్యులు వుచ్చిడి మోహన్ రెడ్డి, సముద్రాల జనార్ధన్ రావు, కేశవరెడ్డి, సిడిపిఓ సబిత పాల్గొన్నారు.

# సీసీఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: గత 15 రోజుల నుండి జిల్లాలో వ్యవసాయ మార్కెట్లోకి పత్తి తమ అవసరాల నిమిత్తం అమ్మకం కోసం రైతులు తీసుకు వస్తున్నారని, సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం మూలంగా దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని వెంటనే సిసిఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం రోజున ముకుంద లాల్ మిశ్రాభవన్లో వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ద్వారా వ్యవసాయ మార్కెట్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులు,మధ్య దళారులు అన్నదాతలను నిలువు దోపిడీ చేస్తున్నారని, రైతాంగానికి మద్దతు ధర దొరకడం లేదన్నారు.అకాల వర్షాల మూలంగా ఇప్పటికే పెద్ద ఎత్తున పత్తి రైతులు నష్టపోయారని, పెట్టిన పెట్టుబడులు సైతం వచ్చే పరిస్థితి లేదని, అరకొర వచ్చే పత్తి దిగుబడులు అమ్ముకుందామని మార్కెట్ కి వస్తే కొనేవారు కరువైపోయారని, నేరుగా ప్రభుత్వ రంగ సంస్థ మద్దతు ధరకు కొనుగోలు చేస్తే కొంతలో కొంత రైతుకు ఉపశమనం కలుగుతుందన్నారు. జిల్లాలో 8 మార్కెట్లు ఉన్నప్పటికీ ఏ ఒక్క మార్కెట్లో కూడా సీసీఐ కొనుగోలు కేంద్రాలు పారంభించకపోవడం విచారకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ఎన్నికలకు ముందు వాగ్దానం చేసి గద్దెనెక్కిన తర్వాత రైతుకు కనీసం మద్దతు ధర కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. పత్తి కొనుగోలు, నిలువ, పిలువాయి కోసం టెండర్లు నేటికీ ఫైనల్ చేయకపోవడం అధికారుల అలసత్వానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. సీసీఐ కొనుగోళ్ల కోసం కార్పొరేషన్ కు లక్ష కోట్ల నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్కెట్ల వారిగా సీసీఐ అధికారులను నియమించాలని డిమాండ్ చేశారు. పైగా ఆదాయం వస్తుందన్నారు. మార్కెట్లో రైతుకు కనీస సౌకర్యాలు కల్పించడంలో మార్కెటింగ్ శాఖ పూర్తిగా విఫలమైందన్నారు.

# 27న విద్యార్థి గర్జన సభను జయప్రదం చేయాలి

- పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ , మెస్ కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలి
- రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కా పల్లి పూజ గారు మాట్లాడుతూ



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ఈరోజు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 27 న హైదరాబాదులో జరిగే విద్యార్థి గర్జన సభను జయప్రదం చేయాలని ఉమెన్స్ కాలేజ్ లో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గర్ల్స్ కన్వీనర్ మక్కా పల్లి పూజ గారు మాట్లాడుతూ దాదాపు నాలుగో సంవత్సరాల నుండి విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్లు విడుదల చేయక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దాదాపు సుమారుగా 8000 కోట్లకు పైగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ లో ఉంది .కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 16 మండలాలు ఉంటే ఏ ఒక్క మండలానికి కూడా రెగ్యులర్ ఎంఈఓ లేని పరిస్థితి ఈ జిల్లాలో నెలకొంది అని వారు తెలియజేశారు. ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. కళాశాల హాస్టల్ లో శిథిల అవస్థలో ఉన్న పరిస్థితి ఉంది . అద్దె భవనంలో ఉన్న హాస్టల్ కి సొంత భవనాలు నిర్మించాలి అదేవిధంగా పె రిగిన ధరలకు అనుకూలంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలి. అదేవిధంగా మైనార్టీ గురుకుల సమస్యలను పరిష్కరించే మౌలిక సదుపాయాలు కల్పించాలి వారు హెచ్చరించారు.ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ని అమలు చేయాలి. అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న పాఠశాలలో మరమ్మత్తులు చేయించాలి పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచాలి. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25 వేల అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈనెల 27న హైదరాబాదులో జరిగే విద్యార్థి గర్జన సభను జయప్రదం చేయాల్సిందిగా విద్యార్థులను మేధావులను కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు మానస, సారిక, అంజలి, లావణ్య శృతి, తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ప్రకృతి పులకరించే మరియు ఆరాదించే పండుగ బతుకమ్మ పండుగ అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా? వి. నరేందర్ రెడ్డి గారు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వైభవోపేతంగా పండుగ వాతవర్ణాన్ని మైమరిపించే విధంగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ముందస్తు బతుకమ్మ ఉత్సవ్ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు శాస్త్రోత్తంగా పాఠశాల ప్రాంగణంలో జ్యోతిప్రజ్వలన చేసి శ్రీ దుర్గామాత విగ్రహానికి పూజా కార్యక్రమం చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి మన తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పిన పండుగ బతుకమ్మ అని గుర్తుచేస్తూ ప్రతి ఒక్కరు సంస్కృతి సాంప్రదాయాన్ని క్రమం తప్పకుండా పాటించాలని మరియు ఉత్తమంగా వ్యవహరించాలని చెప్పారు. బొడ్డమ్మ ఆరంభం నాటి నుండి మహాఅష్టమి వరకు బతుకమ్మ ఆటను ఆకాశమే హద్దుగా అన్నట్టు వివిధ రకాల జానపద గేయాలు మరియు ప్రకృతి పులకరించే పాటలతో చూడచక్కగా వేడుకలను జరుపుకుంటారని వారు చెప్పారు. ఊరూ వాడా తేడా లేదనుకుండ రెట్టింపు ఉత్సాహంతో పండుగను వైభవోపేతంగా నిర్వహించుకుంటారని మరియు సమజాంలో ఐక్యత, ప్రేమ అనురాగాన్ని ఆవిష్కరించే పండుగ ఇదేనని తెలుపుతూ ప్రకృతి ఒడిలో దొరికేటువంటి వివిధ రకాల పూలతో అందంగా అలంకరించి గౌరీమాత కృపను పొందుతారని చెప్పారు. బతకమ్మకు అత్యంత ప్రీతికరమైనటువంటి గౌరీనూతను గుమ్మడి పూలతో తయారు చేసి ఆ అమ్మవారి కృపను వారి పరివారానికి నిలుపుకుంటారని తెలియజేస్తూ బతుకమ్మ పండుగ ద్వారా ప్రేమ అనురాగం చాలా వెల్లివిరిస్తూందని వారు చెప్పారు. ఎనిమిది రోజుల బతుకమ్మ వివిధ రకాల ప్రసాదాలతో ఆరాధించి అమ్మ వారి ఆశీస్సులను అధికంగా ఉండేలా చేస్తారని తెలిపారు. ప్రత్యేకంగా అమ్మవారి శరనవరాత్రోస్వాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నియమనిష్టాలతో కఠినంగా ఉపవాసాలను పాఠించి పూజా కైంకర్యాలను నిర్వహిస్తారని మరియు అమ్మవారిని పది రోజులలో పది అవతారాలలో





సుందరంగా అలంకరించి అమ్మవారిని సపరివారంగా సుహాసినిలందరు సుందరంగా ప్రతిష్ఠాపనకు మరియు ఆశిర్వచనానికి అట్టహాసంగా శ్రీలలిస సహస్రనామ పారాయణ ద్వారా ఆహ్వానించి పూజా కార్యక్రమాలను చాలా గొప్పగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం సైతం పాఠశాలలో బతుకమ్మ విశిష్ఠతను తెలియజేయడానికై మరియు ఉత్సాహాన్ని రెట్టింపు చేయడానికై నేడు వేడుకగా బతుకమ్మ ఉత్సవాన్ని ముందస్తుగా నిర్వహించుకోవడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి మా ఊరి బతుకమ్మ బంగారు బతుకమ్మ, చిట్టి బతుకమ్మ వచ్చావమ్మ చూడమ్మ, జాతరపోదాం దసరా జాతర పోదాం నృత్యాలు చాలా ఆకర్షించాయి. ప్రత్యేకంగా ప్రాంగణంలో నిర్వహించినటువంటి దసరా మహోత్సవ సంభరం అంభరానంటింది. శమి పూజా, వాహన పూజ, ఆయుధ పూజ మరియు రావనాసుని వధ కార్యక్రమంలో భాగంగా నిర్వహించారు. సుమారు 250 మంది విద్యార్థినులు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పాఠశాలలో పండుగ వాతావర్ణాన్ని రెట్టింపు చేశారు. అదే విధంగా సుమారు 500 పైగా బతుకమ్మలను విద్యార్థులు వివిధ రూపాల్లో తయారుచేసి వారి ఆనందాన్ని కొలాట ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధికి 1.53 కోట్లు విడుదల

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధికి 1.53 కోట్లు విడుదల చేసిన కూడా( కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పరిపాలన అనుమతుల పత్రాన్ని సెక్రటేరియట్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి అందించిన కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి.. ఎల్కతుర్తి జంక్షన్ వయ వరంగల్, మరియు సిద్దిపేట రహదారి కరీంనగర్ ని అనుసంధానం చేయడంలో ప్రధానమైనదని, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ దృష్టికి తీసుకురావడం జరిగింది. అదే విధంగా నేషనల్




హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారు ఎల్కాతుర్తి జంక్షన్ ని నాలుగులైన్ రహదారిగా మార్చడంకోసం పనులు ప్రారంభించారు. మంత్రి గారూ పేర్కొన్న ఎల్కతుర్తి జంక్షన్ డెవలప్మెంట్ మరియు బ్యూటిఫికేషన్ కోసం, హన్మకొండ జిల్లా కలెక్టర్ మరియు కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ సదరు రహదారిని సెప్టెంబర్ 12 నాడు సందర్శించి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ని పూర్తి నివేదిక సమర్పించమని ఆదేశించడం జరిగింది. సదరు ప్రాథమిక అంచనాల ఆధారంగా, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారు సమర్పించిన రూ 1.53 కోట్లు "ఎల్కతుర్తి ట్రాఫిక్ జంక్షన్ అభివృద్ధి" కోసం విడుదల చేయడం జరిగింది.

# దుర్శేడ్, గోపాలపూర్ గ్రామాలను కార్పొరేషన్ లో విలీనం చేయొద్దు

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ నగర పాలక సంస్థలో తమ గ్రామాలను విలీనం చేయొద్దంటూ దుర్శేడ్, గోపాలపూర్ గ్రామాలకు చెందిన ప్రజలు నేడు కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ను వారి నివాసంలో కలిసి వారికి వినతి పత్రం అందజేశారు..ఈ సందర్బంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే విలీన ప్రక్రియను ఆపాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి కి లేక రాస్తానని వారు తెలియజేయడం జరిగింది. గోపాలపుర్ మాజీ సర్పంచ్ ఊరడి మల్లారెడ్డి, దుర్శేడ్ మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, అరె శ్రీకాంత్, గోనె నర్సయ్య, నేరెళ్ల శ్రీనివాస్, అశోక్, రాజకమల్, కుమార్, పాల్గొన్నారు.



## స్కాట్ విద్యార్థులకు తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపు



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ -తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపు తేది: 20-09-2024 నుండి 25-09-2024 వరకు ఆరు రోజులు కొత్తపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతకుంటలో ఘనంగా నిర్వహించబడింది. తరువాత మూడు రోజులలో పై అంశాలపై " టెస్టింగ్ " నిర్వహించి ,ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు "మెరిట్ సర్టిఫికెట్లు" అందించడం జరిగింది.ఈ క్యాంపు నిర్వహణలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీ మల్లేశం గారు "లైటింగ్ సౌకర్యం" కల్పించారు, చింతకుంట రైతు సంఘం అధ్యక్షులు,శ్రీ న్యాలమడుగు శంకరయ్య గారు విద్యార్థులకు ఒకరోజు భోజన సౌకర్యం కల్పించారు, శ్రీకృష్ణ చైతన్య అమ్మ హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ నిర్వాహకులు శ్రీమతి కడప పద్మిని గారు ఒకరోజు అల్పాహారం అందించారు.జిల్లా కార్యదర్శి శ్రీ కంకణాల రాంరెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది.ఈ క్యాంపులో శిక్షకులు,జిల్లా ఆర్గనైజింగ్ కమీషనర్ శ్రీ అడిగొప్పుల సదయ్య , జిల్లా కోశాధికారి శ్రీ శ్రావణ్ కుమార్,జిల్లా హెడ్ క్వార్టర్స్ కమీషనర్ శ్రీ గణేష్ సింగ్ ఠాకుర్ గారలుబీ పరీక్షకులు శ్రీ వెంకటస్వామి,శక్తి కుమార్ పోద్దార్ గారలుబీ ఎస్కార్ట్ టీచర్లు శ్రీ బి శ్రీను నాయక్ ,వాసుదేవరావు గారలు పాల్గొన్నారు.

## జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో సంబరాలు




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ఒలింపియాడ్ లో భారత చదరంగం పురుషుల మరియు మహిళల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా కరీంనగర్ లోని జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బాణసంచా పేల్చి భారత దేశ త్రివర్ణ పతాక జండాలను చేతబట్టుకొని బుధవారం అంబేద్కర్ స్టేడియంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు ఈరోజు చదరంగంలో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా భారత్ వైపు చూస్తున్నాయని ఈ విజయం భారతీయులకు చాలా గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కంకటి సుజన్ కుమార్ తాటిపల్లి సతీష్ బాబు గౌతమ్ రెడ్డి నరేన్ బాల భవన్ డైరెక్టర్ మంజుల శ్రీధర్ రాధాకృష్ణ సూర్య శ్రీ అనూష్ మై పాల్ కార్తీక్ అభిరామ్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## బదిరులకు నోట్ బుక్స్ పంపిణీ అందజేత



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ పట్టణంలోని రేకుర్తి బదిరుల రెసిడెన్షియల్ పాఠశాలలో బుధవారం బధిర విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ప్రతినిధులు 20 వేల విలువైన నోటుబుక్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులను ఆదుకునేందుకు సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నామని పేర్కొన్నారు. బధిర విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్న తమను సంప్రదించవచ్చని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలకు అవసరమైన సీలింగ్ ఫ్యాన్లు త్వరలో అందజేస్తామని పేర్కొన్నారు. నోటుబుక్స్ అందజేసిన లయన్స్ క్లబ్ ప్రతినిధులను హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. హెచ్ఎం ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ అధ్యక్షుడు ముక్క శరత్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి మ్యాడం శివకాంత్, కోశాధికారి బట్టు వినోద్, పిడిజి చిదుర సురేష్, పిఆర్ఓ ఎలగందుల మునిందర్, ఆర్సీ కొండా రాంబాబు, ప్రోగ్రాం చైర్మన్ పుల్లూరి సంతోష్, లయన్ సింగమరాజు, ప్రసాద్ కంభం రాచకొండ సంతోష్, ప్రతినిధుకు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ మట్టి రోడ్లకు మహర్దశ..

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: చిగురుమామిడి మండలములోని పలు గ్రామాల లింక్ రోడ్లన్నింటిని బిటి రోడ్లుగా మార్చేందు కు 10 కోట్ల 10 లక్షల రుపాయలురవాణా మరియు బీసీ సంక్షేమ శాఖా మాత్యులు పొన్నం ప్రభాకర్ మంజూరు చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు రోడ్లుకు, బ్రిడ్జీల నిర్మాణాలకు మొత్తం 60.00 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయాన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ కొద్ది నెలల్లోనే హుస్నాబాద్ నియోజక వర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారన్నారు. మంత్రిగా ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజీ గా ఉన్నప్పటికీ నియోజక వర్గ సమగ్రాభివృద్ధికి వివిధ శాఖల సమీక్షలు నిర్వహిస్తూ, పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయిస్తూ, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. రోడ్లు లేని గ్రామం ఉండకూడదని రాబోయే కాలములో వంద శాతం రోడ్లు పూర్తి చేస్తామని చెప్పడం మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రగతికి నిదర్శమన్నారు. నుండి చిగురు మామిడి %ఇ% రోడ్డు వయా బంజేరుపల్లి 222.00 లక్షలు, చిగురు మామిడి నుండి పీచుపల్లి రోడ్డు 297.00 లక్షలు, చిగురు మామిడి బై పాస్ రోడ్డు రెకొండ రోడ్డు వరకు 197.00 లక్షలు, లంబాడీ పల్లి నుండి పీచుపల్లి వయా సీతారాంపూర్ 77.00 లక్షలు, చిగురు మామిడి నుండి పీచుపల్లి 57.00 లక్షలు మంజూరయ్యాయన్నారు. రెండవ విడతలో మంజూరు అయ్యేలా చేస్తామని పొన్నం ప్రభాకర్ చెప్పారన్నారు.

# ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నా.. ఆశీర్వదించండి





- చట్టసభలో నిరుద్యోగుల సమస్య లపై పోరాడుతా
- వాకర్స్ తో ఆల్ఫోర్స్ అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉద్యోగులు, నిరుద్యోగులు, ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యల సాధనకు చట్టసభలో వారి పక్షాన పోరాటం చేస్తానని... కరీంనగర్ ఆదిలాబాద్–నిజామాబాద్–మెదక్ పట్టభద్రుల నియోజక వర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్ సంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.. బుధవారం కరీంనగర్ శాతవాహనయూనివర్సిటీ ,కేడీఆర్( కటారి దేవేందర్ రావు పార్కు) లో వాకార్స్ ను కలిసి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు.. అనంతరం ఎల్ఐసి ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగం రాక, జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు లేక నిరుద్యోగులు ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయారని అన్నారు. ఉద్యోగాల ఖాళీల భర్తీకి, డీఏ, ఇంక్రిమెంట్ల సాధనకు, ప్రైవేట్ విద్యాసం స్థల్లో పనిచేసే వారికి ఆరోగ్యకార్డులు, ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో అందించేలా కృషి చేస్తానన్నారు. నూతన విద్యా పాలసీ తీసుకొస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, దీనివల్ల ఇంటర్, పదో తరగతి బోర్డులు ఉంటాయా? లేదా? అనే సందే హాలు కలుగుతున్నాయని అన్నారు..దీనిపై ప్రభుత్వంతో చర్చించేందుకు, సమస్యల పరి ష్కారానికి తనను గెలిపించా లని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీగా గెలిచాక సేవకుడిగా ఉంటానని, తన వేతనాన్ని పేదల విద్యాభ్యాసం, నిరుద్యోగ సంక్షేమనిధి ఏర్పాటు చేసి కేటాయిస్తానని తెలిపారు. ప్రస్తుతం పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతోం దన్నారు. ఈ కార్యక్రమంలో పీవీఎన్ఆర్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హనుమండ్ల రఘుపతిరెడ్డి, జనరల్ సెక్రటరి కొండ రవీందర్, వైస్ ప్రెసిడెంట్లు కర్ర సత్యనారాయణ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పాలోజు రవీందర్, గౌరవ సలహాదారులు పిట్టల నర్సయ్య, చక్రధరస్వామి, శ్యాంసుందర్ రెడ్డి,బుస్సా శ్రీనివాస్, చంద్రశేఖర్ రెడ్డి, అనిల్, విజయ్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నీరుద్యోగ యువత గొంతుకనవుతా...

కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో నిలుస్తున్నానని యువత అండగా నిలిచి గెలిపించాలని నరేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో నిరుద్యోగ యువత గొంతుకనవుతానని ఆల్ఫోర్స్ సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.. బుధవారం కొత్త కొండ వీరభద్ర స్వామిని దర్శించుకునేందుకు విచ్చేస్తున్న నరేందర్ రెడ్డిని పెద్ద ఎత్తున యువత బైక్ ర్యాలీతో స్వాగతం పలికి సన్మానించారు.. ఈ సందర్భంగా ముల్కనూర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పించారు..నిరుద్యోగులు, ఉద్యోగుల సమ స్యల పరిష్కారం కోసమే తాను రాజకీయాల్లోకి వస్తున్నట్టు అన్నారు.. ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు రాక,జాబ్ క్యాలెండర్లు విడుదల కాక, ఒకవేళ నోటిఫి కేషన్లు వచ్చినా, ఎగ్జామ్స్ పెట్టినా, ఉద్యోగ నియా మకాలు పూర్తికాక నిరుద్యోగులు, ఏండ్లు గడు స్తున్నా డీఏ, ఇంక్రిమెంట్స్ తదితర బకాయిలు రాక, సమస్యలు తీరక ఉద్యోగులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారన్నారు.

# ఇందిరా మహిళా శక్తితో ఆర్థిక ప్రగతి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...
- రుద్రవరం లో ఇందిరా మహిళా శక్తి యూనిట్లు ప్రారంభించిన ప్రభుత్వ విప్



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ఇందిరా మహిళా శక్తి పథకంతో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. బుధవారం వేములవాడ పట్టణంలో బ్యూటి పార్లల్, వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో ఓపెన్ జిమ్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు..అనంతరం ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా అంబేద్కర్ స్వయం స్వసక్తి సంఘం వారి ఆద్వర్యంలో డైరీ పార్లర్, శ్రీ లక్ష్మి స్వయం స్వసక్తి సంఘం వారి ఆద్వర్యంలో లేడీస్ ఎంపోరియంను ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రారంభించారు..వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, వారికి కావాల్సిన ప్రోత్సాహకాలు అందిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళను కోటీశ్వరులు గా చేసే లక్ష్యంతో ముందుకు పోతున్నారు.. ప్రతి ఏటా 20 వేల కోట్లు వెచ్చించి బ్యాంకు ద్వారా వారి జీవన ఉపాధిని పెంపొందించే కార్యక్రమాన్ని చేపడుతు మహిళా సాధికారికత లక్ష్యంగా ముందుకు పోతున్నారు.. గతంలో మహిళలను లక్ష అధికారులు చేయడం లక్ష్యంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి మహిళలకు పావలా వడ్డీ కి రుణాలు మంజూరు, తదుపరి కిరణ్ కుమార్ రెడ్డి వడ్డీలేని రుణాలను మంజూరు చేశారని గుర్తచేశారు.. మళ్లీ ప్రజా ప్రభుత్వంలో మహిళా అభివృద్ధి లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో ముందుకు పోతుంది.. జిల్లాలో ఇంచుమించు 9985 మహిళా సంఘాలలోని 109000 మంది సభ్యులు ఉన్న వారిలో ఉపయోగపడే ఓపెన్ జిమ్ కు భూమి పూజ నిర్వహించామని పేర్కొన్నారు. ముంపు గ్రామాల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తానని పేర్కొన్నారు..మహిళా తల్లులు ఇందిరా మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు..

# స్కిల్ డెవలప్‌మెంట్ కమిటీ సమావేశం

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: జిల్లాలో డిమాండ్ కు అనుగుణంగా యువతలో నైపుణ్యాలు పెంచి ఉపాధి కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో యువతకు స్కిల్ డెవలప్ మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. స్వయం ఉపాధి కల్పనతో పాటు కులవృత్తులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లో డీఆర్డీఏ, పట్టణాల్లో మెప్మా, జిల్లాలో 10 మంది కంటే ఎక్కువ పని చేసే వ్యాపారాలు, ప్రైవేట్ కంపెనీలు , సంస్థలను సంప్రదించి వారి అవసరాలకు అనుగుణంగా ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన యువకులకు అప్రెంటిస్షిప్ ఇవ్వాలని కోరాలన్నారు. పాఠశాలల్లో ఎనిమిదో తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులకు ఆర్ట్ క్రాఫ్ట్ లో ఎంబ్రాయిడరీ, టేలరింగ్ శిక్షణ ఇవ్వాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. జూనియర్ కళాశాలల్లో ఉన్న ఒకేషనల్ కోర్సులు, అందించే శిక్షణ, శిక్షణ పొందిన వారి వివరాలు, నేషనల్ అప్రెంటిషిప్ పథకం కింద శిక్షణ పొందిన వారి వివరాలతో నివేదిక అందించాలన్నారు. నిర్మాణరంగంలో కార్పెంటర్, ఎలక్ట్రీషియన్, ప్లంబర్, వ్యవసాయ రంగంలో మిల్క్ టెస్టర్, బాయిలర్ ఫామ్ సూపర్ వైజర్, జ్యూవెలరీ రంగంలో బ్యూటీషియన్, ఫుడ్ ప్రొడక్ట్స్ విభాగం, ఫర్నిచర్ ఫిట్టింగ్ విభాగం,




ఎలక్ట్రానిక్స్ విభాగం, టూరిజం హాస్పిటాలిటీ విభాగంలో ఉన్న కోర్సులపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అందులో ఉన్న కోర్సులను వివరించేలా పోస్టర్ రూపొందించాలన్నారు. ఇందుకు సంబంధించి ప్రణాళికలను రూపొందించాలని శిక్షణ కలెక్టర్ అజయ్ కుమార్ కు సూచించారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన వంటి కేంద్ర పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఉపాధి కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ జిల్లాలో చాలామంది యువత విద్యార్హతలు కలిగి ఉన్నప్పటికీ నైపుణ్యాలు లేక ఉద్యోగాలు పొందడం లేదన్నారు. ఈ సమస్య పరిష్కారానికి నైపుణ్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మొదట ఎంపిక చేసిన పది పాఠశాలల్లో విద్యార్థులకు వారంలో మూడు గంటలు ఆర్ట్ క్రాఫ్ట్ లో శిక్షణ ఇవ్వాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్ చాహత్ భా జ్ పాయ్ పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి, స్కిల్ డెవలప్ మెంట్ కమిటీ కన్వీనర్ తిరుపతిరావు, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ నవీన్, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ అధికారులు, డీ ఆర్డీఓ స్వరూప, కార్మిక శాఖ అధికారి, లీడ్ బ్యాంకు మేనేజర్, జిల్లా వ్యవసాయ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: తిమ్మాపూర్ మండలం లోని మన్నెంపల్లి గ్రామంలో ఈ రోజు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మానకొండూర్ ఎం ఎల్ ఏ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గారు, మంత్రి వర్గం, మండల అధ్యక్షులు మోరపల్లి రమణ రెడ్డి, కాంగ్రెస్ నాయకుల ఆదేశాల మేరకు గ్రామం లో లబ్ధిదారులకు కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సి ఎం రిలీఫ్ పాండ్స్ చెక్కులు పంపిణి చేయడం జరిగింది... ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తూముల శ్రీనివాస్ నాయి,



కాంగ్రెస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి రావుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు సుదగోని పర్శరాములు గౌడ్, ఎస్ సి సెల్ అధ్యక్షులు పార్నంది కిషన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ జపర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గోదార చరణ్,మండల్ ఉపాధ్యక్షులు బుర్ర కనుకయ్య గౌడ్, పొట్ట శ్రీనివాస్ యాదవ్, మండల కార్యదర్శి జేజేల సంపత్, మండల అధికార ప్రతినిధి తాళ్లపల్లి కిరణ్ గౌడ్, నాయకులు పోతూగంటి శ్రీనివాస్, కొయ్యడ సమ్మయ్య గౌడ్, పార్నంది రాజయ్య,దుర్గం శ్రీనివాస్,సుదగోని శ్రీనివాస్ గౌడ్, పార్నంది దుర్గయ్య, అనాగోని రాజయ్య గౌడ్, మార్త దశరథం,కాంగ్రెస్ కార్యకర్తలు పాలుగొని సీఎం రిలీఫ్ పాండ్స్ చెక్కులు లబ్ధిదారులకు అంద చేయడం జరిగింది.

## అక్రమ భవన నిర్మాణాన్ని నిలిపివేయండి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: తన డివిజన్ పరిధిలో మున్సిపల్ అనుమతి లేకుండా అక్రమంగా చేపట్టిన నిర్మాణాన్ని నిలుపుదల చేయించాలని 51వ డివిజన్ కార్పొరేటర్ తోట రాములు కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన మేయర్ కు వినతిపత్రం సమర్పించారు. మూడు అంతస్తుల భవనాన్ని గత రెండు సంవత్సరాల నుండి నిర్మిస్తూ మున్సిపల్ లైసెన్స్ లేకుండా కిరాణం, ఇంటి నిర్మాణం చేపడుతున్నారని అన్నారు. 5 ఫిట్ల వరకు రోడ్డును ఆక్రమించుకొని అక్రమ నిర్మాణం జరుగుతుండటం వల్ల కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన వివరించారు. పర్మిషన్ లేకుండా కడుతున్న నిర్మాణాన్ని తక్షణం నిలిపివేయాలని ... రోడ్డులో ఉన్న మెటిరియల్ తీయించాలని కోరారు.

## శాతవాహన యూనివర్సిటీ ప్రెసిడెంట్ గా శివ ఏకగ్రీవంగా ఎన్నిక



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: శాతవాహన యూనివర్సిటీ నూతన ప్రెసిడెంట్ గా బొగరం శివ ఏకగ్రీవంగా ఎన్నిక ప్రతి సంవత్సరం యూనివర్సిటీ లో విద్యార్థులు తమ నాయకున్ని మరియు హాస్టల్ కమిటీని ఎన్నుకుంటారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన యూనివర్సిటీ ప్రెసిడెంట్ శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ఈ కమిటీ ముందుంటుందని మరియు శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధిలో విద్యార్థులు తోడ్పాటున అందిస్తూ అభివృద్ధి కొరకు ముందుకు సాగుతారని. ఈ సందర్భంగా శివకుమార్ తెలియజేశారు. శాతవాహన యూనివర్సిటీ హాస్టల్ ఉపాధ్యక్షులుగా భాలకృష్ణ,మేస్ ఇన్చార్జి గా మహేంద్ర బాబు మరియు అన్ని విభాగాలకు ఇన్చార్జులుగా కల్చరర్ మహేష్,ఎలక్ట్రీషియన్ ఇన్చార్జి గా వంశీ,లైబ్రరీ మల్లేష్, మెడికల్ వంశీ,స్పోర్ట్స్ వరుణ్ , కమిటీ సభ్యులుగా యూనివర్సిటీ విద్యార్థులు ఎన్నిక వారందరికీ శివకుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముఖ్యమంత్రి హామీ నిధుల్లో గోల్ మాల్

- చేయని పనులకు 76 లక్షల బిల్ రికార్డ్
- కాంట్రాక్టర్ తో కుమ్మక్కైన మున్సిపల్ అధికారులు
- అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి
- బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ముఖ్యమంత్రి హామీ నిధుల్లో అవినీతికి పాల్పడ్డ ఎస్ఆర్ఆర్ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ తో పాటు మున్సిపల్ అధికారులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని టిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ డిమాండ్ చేశారు.. బుధవారం కరీంనగర్ టిఆర్ఎస్ నగర శాఖ




కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 సార్వత్రిక ఎన్నికల ముందు ముఖ్యమంత్రి హామీ నిధులు 143కోట్ల రూ. పనులకు టెండర్లు పిలవబడ్డాయని.. పనులు దక్కించుకున్న శ్రీ రాజరాజేశ్వర కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ జులై నెలలో పనులు మొదలు పెట్టాడని.. ప్రభుత్వ మారగాని పనులు ఆపివేయడం జరిగిందని.. 35 డివిజన్లో 61 పనులు పెండింగ్ లో ఉన్నాయని... 9 నెలలు గడిచిన అసంతృప్తిగా ఉన్న పనులు ప్రారంభించకపోవడంతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.. సంపూర్తిగా ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని లేనిచో కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు.. పనులను పారదర్శకంగా చేయవలసిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహించడంతోపాటు..వెల్లువెత్తుతున్నాయి... కాంట్రాక్టర్లు మున్సిపల్ అధికారులు కుమ్మక్కై చేయని పనులకు 76 లక్షల బిల్లును రికార్డు చేసినట్టు పేర్కొన్నారు.. చేయని పనులకు 76 లక్షల రూపాయలు బిల్ రికార్డ్ చేసిన అధికారులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు.. అవినీతికి పాల్పడ్డ కాంట్రాక్టర్ పై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అనుమానం వ్యక్తం అవుతుందని అన్నారు.. దీనిపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కుమార్ దృష్టి సారించాలని అన్నారు.